


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 26 జనవరి 2026 పేజీలు 8


## ఓటు ఒక వజ్రాయుధం

- నిర్భయంగా వినియోగించుకుందాం
- ఓటరు అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్.



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ఓటు హక్కు ద్వారా నిజాయితీ కలిగిన ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడానికి వీలుంటుందని, 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఓటరు అవగాహన ర్యాలీని ఆమె జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకుందుకు ఓటు వేయాలని ఆమె కోరారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని యువ ఓటర్లు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. అనంతరం కళా బృందం పాడిన ఓటరు చైతన్య గీతాల మధ్య కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ శాసన్ పల్లి రోడ్డు, ఆర్డీవో కార్యాలయం, పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు చేరుకుంది. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు చౌరస్తా లో మానవ హారం ఏర్పాటు చేశారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యార్థులతో ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రామచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, డీపీ ఆర్ ఓ రషీద్, ఎంఈవో బాలాజీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం

## - జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా ఐడిఓసి (IDOC) మీటింగ్ హాల్‌లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ECI) రిపబ్లిక్ డే కి ఒక రోజు ముందు అంటే జనవరి 25, 1950న ఏర్పడిందని, అందుకే ప్రతి ఏటా ఈ రోజున జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ ప్లాట్?ఫారమ్స్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 5.06 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, అందులో సగానికి పైగా మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. మహిళలు ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అభినందించారు. మై ఇండియా మై ఓట్ (My India - My Vote: Citizen at the Heart of Democracy) అనే ఇతివృత్తంతో (Theme) జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్క ఓటు కీలకమని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును



వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకుని ఓటు హక్కును పొందవచ్చని తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, అంతేకాకుండా దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ మరియు ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా వికలాంగ ఓటర్లకు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు, 18 ఏళ్ల నుండి కొత్తగా ఓటు హక్కు కలిగిన ఓటర్లను సన్మానించారు. అంతకుముందు, ఓటర్లలో అవగాహన కల్పించేందుకు మర్రికుంట లోని తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల నుండి ఐడిఓసి వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ఎన్నికల అధికారులు, తహసిల్దార్లు, సీనియర్ సిటిజన్ ఓటర్లు, విద్యార్థులు, కొత్త ఓటర్లు, వికలాంగ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

### - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





**మిడ్జిల్ సూర్య న్యూస్:** ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే మా యొక్క ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింబ్యా తండా గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో నిర్మించిన ఇంటికి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి సొంతింటి కలను నెరవేరుస్తామన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి, సమస్యలను పరిష్కరించి సస్యశ్యామలం చేస్తామన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో గీతాంజలి, నాయకులు జాంగిర్, శివప్రసాద్, జహీర్, శ్రీను నాయక్, ధర్మానాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల సందర్శిన సర్పంచ్ ఉప సర్పంచ్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం అవంగాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆదివారం గ్రామ సర్పంచ్ రవికుమార్ ఉపసర్పంచ్ గుండేపల్లి రాధాకృష్ణ లు సందర్శించి పరిశీలించారు పాఠశాల స్థితిగతులను ప్రధాన ఉపాధ్యాయురాలు సునంద ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఈ విషయంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాల పునర్నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

## ఓటు ఒక వజ్రాయుధం నిర్భయంగా వినియోగించుకుందాం తహసీల్దార్ తిరుపతయ్య



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఓటు హక్కు ద్వారా నిజాయితీ కలిగిన ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడానికి వీలుంటుందని, 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని దామరాగిద్ద తహసీల్దార్ తిరుపతయ్య సూచించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పరిషత్ పాఠశాలలో వద్ద ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకుందుకు ఓటు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ప్రవీణ్ ఆర్ ఐ బాలరాజు , జీపీఓ లు అంజి, నాగమణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథసప్తమి వేడుకలు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలో రథసప్తమి సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నందు శివ స్వాములు అందరూ కలిసి విశ్వనాథుడికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్యదేవునికి అష్టోత్తర శతనామావళి తో ప్రత్యేక పూజా నిర్వహించి సూర్య దేవుడికి మంగళ హారతులు ఇచ్చారు ఆ తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తిమ్మప్ప రాజు ఆలయ అర్చకులు అడవి స్వామి శివ స్వాములు మరియు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండలంలోని మల్లాపూర్, బోయిన్ పల్లి గ్రామాలలో రథసప్తమి సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.20 వేలు విరాళం



**నారాయణ పేట ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేటలోని తిరుమలాపూర్ (తిరుమలదేవునిపల్లి) లో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆదివారం మక్తల్ మండలంలోని బొందలకుంట గ్రామానికి చెందిన డబ్బా హనుమంతు దంపతులు అన్నదాన సత్ర నిర్మాణానికి రూ. 20 వేలు విరాళంగా కమిటీ సభ్యులకు అందించారు. అంతకుముందు విరాళ దాత స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. ఆనంతరం దాత ఆలయ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధికి తమవంతుగా సహకరించిన దంపతులకు స్వామి కరుణా కటాక్షాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలన్ని ఆలయ అర్చకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పారదర్శకంగా జి రాం జి పథకం - ఎంపీ డీకే అరుణ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** దేశంలో గతంలో కన్నా పారదర్శకంగా అమలు చేసేందుకే ఉపాధి హామీ పథకాన్ని వికసిత భారత్ జి రాం జి పథకాన్ని రూపొందిం చడం చడం జరిగిందని పాల మూరు ఎంపీ.డి కే.అరుణ అన్నారు. ఆదివారం నారాయ ణపేట జిల్లా ధన్వాడ మండలంలోని కంసాన్ పల్లె గ్రామంలో అవగాహన కార్యక్ర మంనిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పథకం లో వంద రోజులు ఉపాధి కల్పిస్తే జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి కల్పన 125 రోజులకు పెంచడం జరిగింద న్నారు. గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి పనులు గ్రామ సభ తీర్మానం చేసుకునే అవకాశం జీ రామ్ జీ పథకం కల్పిస్తుంద న్నారు. 2047 నాటికి స్వతం త్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి అవుతుందనీ అభివృద్ధి చెంది న దేశంగా, ప్రపంచంలో మొద టి స్థానంలో భారత్ నిలవాల నే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారు. భవి ష్యత్ అవసరాలు, గ్రామంలో కావలసిన మౌలిక సదుపా యాలు ప్రణాళికాబద్ధంగా తీర్మానం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు నేరు గా నరేంద్రమోదీ ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారం లో ఉన్నా కాంగ్రెస్ గ్రామాలకు రూపా యి ఇవ్వడం లేదనీ తెలిపారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం తగ్గించేందుకు, అక్షరాస్యత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. చిరు వ్యాపారుల కు,కుటీర పరిశ్రమలకు కేంద్ర రుణాలను అందిస్తుందనీ అన్నారు. వికాసిత్ గ్రామాలు అయినప్పుడే వికసిత్ భారత్ సాధ్యం అని అన్నారు. ఉపాధి హామీ పథకానికి జీ రామ్ జీ పేరు పెట్టడాన్ని కాంగ్రెస్ తప్పుబడుతుందనీ విమర్శించారు. మహాత్మాగాంధీ చివరి సారిగా పలికిన హే రామ్ పదం వచ్చేలా జీ రామ్ జీ పేరు పెట్టడం జరిగిందనీ తెలిపారు. జీ రామ్ జీ పథకం తో కేంద్రం ఇస్తున్న నిధులు ఏ మాత్రం తగ్గవని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 40శాతం నిధులు ఇస్తే గ్రామా లలో మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని కేంద్రం ఉద్దేశమన్నారు. గత ప్రభు త్వంలో చేసిన పనులకు ఇప్పటికి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కూడా పెం డింగ్ బిల్లులు క్లియర్ చేయ దం లేదన్నారు. రెండేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు నిలిచి పోయాయనీ తెలిపారు. త్వరలో ఆ గ్రామాలకు నిధు లు వస్తాయనీ గ్రామాలను ముందు చూపుతో, సమిష్టి నిర్ణయాలతో అభివృద్ధి చేసుకోవాలనీ సూచించారు. ఎంపీ నిధుల నుంచి కూడా గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో ఉపాధి హామీ పనుల లో అవినీతి అక్రమాలు జరిగేవనీజీ రామ్ జీ పథకం ద్వారా పారదర్శకత తీసుకు వచ్చిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కేంద్రం పని చేస్తుందన్నారు. జీ రామ్ జీ పథకం పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దనీఈ పథకం ద్వారా పేద ప్రజలకు, ఉపాధి హామీ కార్మికులకు మరింత లబ్ది జరుగుతుందనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రతంగ్ పాండురెడ్డి,సత్య యాదవ్,పగుడాకుల శ్రీనివాసులు,తిరుపతి రెడ్డి,ఉమేష్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం: తహసీల్దార్ ఎన్. జ్యోతి

**- ఐజ మున్సిపాలిటీలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**




**ఐజ సూర్య న్యూస్ :** దేశ భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఐజ మండల తహసీల్దార్ ఎన్. జ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాధికారి బెల్లం రాములుతో కలిసి స్థానిక జడ్పీహెచ్ఎస్ (బాయ్స్) హైస్కూల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఓటు హక్కు ఏర్పడి 75 ఏళ్లు పూర్తవుతోందని, ఇంతటి భారీ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా సాగుతున్నాయంటే అది కేవలం ఎలక్షన్ కమిషన్ కృషి వల్లే సాధ్యమైందని కొనియాడారు. ఓటు వేసే సమయంలో ప్రజలు డబ్బు, మద్యం వంటి ఇతర ప్రలోభాలకు లోనవ్వకూడదని, అప్పుడే నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు విశిష్టతను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలని, ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీనివాసు రావు, హాస్టల్ వార్డెన్ ఈశ్వర్, మండల ఆర్.ఐ రజనీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గోవిందు, కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, కస్తూర్బా మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి.. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్?ను గెలిపించాలి:

**- ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు**



**ఐజ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఆ పార్టీ పాలనలో అభివృద్ధి శూన్యమని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మరియు అలంపూర్ శాసనసభ్యులు విజయుడు విమర్శించారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ పట్టణ కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సమక్షంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి, దోపిడీ పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తి చేయని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారానే మన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం

**- సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు**





**లింగాల, సూర్య న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం వంటిదని లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా రెవెన్యూ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు, కేజీవీబీ విద్యార్థినీలు లింగాలలోని ప్రధాన రహదారులకుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో మానవహారంగా ఏర్పడి సమాజ నిర్మాణములో ఓటు హక్కు ప్రధాన పాత్ర అని, ప్రజాస్వామ్య పరిరక్షణ కు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని, ఓటు హక్కును పొందడం ప్రతి పౌరుని బాధ్యతాని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు శక్తివంతమైనదని అన్నారు. ప్రతి ఓటు విలువైనదని గుర్తు చేశారు. ఓటు హక్కును వినియోగించుకుని దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం,రవి, సలేశ్వరం, తరుణ్, ఆర్ఐ అనిల్, లింగాల హై స్కూల్ హెచ్ఎం కొండయ్య, కేజీబీవీ ఎస్ఓ శారద, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో ఫారెస్ట్ వాచర్ కు గాయాలు



**పదర, సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల పరిధిలోని తుర్కపల్లి అడవి ప్రాంతంలో జంతు గణనా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆదివారం నాడు జంతు గణనా చేస్తున్న క్రమంలో ఉడుతనూరి సాయిలు ఫారెస్ట్ వాచర్ పై ఎలుగుబంటి దాడి చేసి గాయపరిచింది. గ్రామస్తుల కథనం ప్రకారం ఉడత నూరి సాయిలు మరొక వాచర్ సర్వే చేస్తుండగా ఎలుగుబంటి ఆకస్మిక దాడి చేసి గాయపరిచినట్లు వారు తెలిపారు. చికిత్స నిమిత్తం అమ్రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంతు గణన ప్రారంభమైన ఈ మధ్యకాలంలో మాచారం గ్రామానికి చెందిన ఫారెస్ట్ వాచర్ దాసరి శ్రీనివాసులు గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం నాడు ఫారెస్ట్ వాచర్ సాయిల్ పై ఎలుగుబంటి దాడి చేయడంతో ఇటు అటవీశాఖ అధికారులు. సిబ్బంది ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



## భారీగా పెరిగిన వేరుశనగ ధర.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వేరుశనగ ధర రికార్డు స్థాయిలో పెరిగింది. ఒక క్వింటాలు వేరుశనగ మొదటి రకం ధర 12009, రెండవ రకం 10950, మూడవ రకం 7109 ధర పలికింది. 71 మంది రైతులు 1623 బస్తాలు, 487 క్వింటాల వేరుశనగను మార్కెట్ యార్డులో విక్రయించడం జరిగింది. కని విని ఎరగని ధర వేరుశనగకు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మార్కెట్ ఆధ్వర్యంలో రైతులకు మౌలిక వసతులు కల్పించారు.

## బాధితుడికి సెల్ ఫోన్లు అప్పగింత



**చారకొండ, సూర్య న్యూస్:** మండలంలో చోరికి గురైన సెల్ ఫోన్లను సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం గౌడ్ అన్నారు. మండలంలోని శాంతిగూడెం గ్రామానికి చెందిన రామావత్ వెంకట్రాం నాయక్ కు చెందిన సెల్ ఫోన్ గత ఏడాది కింద చోరీకి గురైంది. బాధితుడు సిఈఐఆర్ యాప్ లో దరఖాస్తు చేసుకొన్నాడు. సైబర్ వారియర్ ఆంజనేయులు వారి సెల్ ఫోన్ నెంబర్లను ట్రెస్ చేసి రికవరీ చేశారు. ఆదివారం బాధితుడికి సెల్ ఫోన్ అందజేశారు. కార్యక్రమంలో సైబర్ వారియర్ ఆంజనేయులు, శివ, రవి ఉన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా సెర్ప్ ఉద్యోగుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ( సెర్ప్) ఎల్1మరియు ఎల్2 ఉద్యోగుల యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గం ను ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలిగా చారకొండ మండల మహిళ సమాఖ్య సిసి యస్ కె జరీనా ,జిల్లా ఉపాధ్యక్షులు గా డీఎంజీ శ్యామ్ సుందర్, బల్మూర్ మండల సమాఖ్య సిసి జైహింద్ ,ప్రధాన కార్యదర్శి గా నాగర్ కర్నూల్ క్లస్టర్ కోఆర్డినేటర్ కే.రాములు,సహాయ కార్యదర్శిగా ఊర్కొండ సిసి ఏ.రామస్వామి,కోశాధికారిగా తెలకపల్లి మండల సమాఖ్య సిసి నర్సింహా ,ప్రధాన సలహా దారులు గా ఆలూరి చెన్నయ్య డీపీఎం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆలూరి చెన్నయ్య తెలిపారు.వివిధ మండలాల నుండి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 25 జనవరి ఎన్?టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు ఆదివారం ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సంఘ అధికారులు విద్యార్థులతో కలిసి పాల్గొని "ఒకే దేశం – ఒకే ఎన్నిక" అంశంపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. అదనంగా యువతలో ఆరోగ్యకర జీవనశైలి, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్?ను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్సీసీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

## శోభాయానంగా, కనుల పండుగగా పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలు

- వేలాది భక్తులకు స్వామివారి దర్శనం...
- ఆలయంలో భక్తులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...
- భక్తులతో కిటకిటలాడుతున్న పాలెం వెంకన్న జాతర....
- మాజీ దేవాలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి భక్తులకు అన్నప్రసాద పంపిణీ...



**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండలం మరిది లోనిపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శోభయానంగాజరుగుతున్నాయి. రథసప్తమి సందర్భంగా ఆదివారం నాడు వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయంలో భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలుసామూహికంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు అన్ని రోజులు అన్న ప్రసాద పంపిణీ నిర్వహిస్తున్నారు. ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు,రథసప్తమి సందర్భంగా ప్రత్యేక హోమాలు వేదమంత్రచరణల మధ్య నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ముడుపులు, తులాభారం, సమర్పించారు. స్వామివారికి వివిధ కైంకర్యాలు, వివిధ వాహన సేవలు ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, కార్య నిర్వహణ అధికారి సిహెచ్ రంగారావు,ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గాడి సురేందర్,మాజీ మండల అధ్యక్షులు పి.శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, దేవాలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, అర్చకులు శుక్లా, జయంత్, అరవింద్, చక్రపాణి,ఆలయ సిబ్బంది ఆర్.శివకుమార్ బాబయ్య, వివిధ జిల్లాలు, వివిధ ప్రాంతాల నుండి భక్తులు మహిళలు చిన్నారులు వేలాదిగా పాల్గొన్నారు.



## ముచ్చర్లపల్లిలో పెను విషాదం

- ఫోటోల మోజులో పడి ముగ్గురి మృత్యువాత
- ముచ్చర్ల పల్లిలో విషాదం..మిన్నంటిన రోదనలు





**ఊర్కొండ, సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో ఆదివారం అత్యంత పెను విషాదకర సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. నీటి గుంతలో పడి ముగ్గురు చిన్నారులు ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం ముచ్చర్ల పల్లి శివారు పొలంలో నీటి గుంతను తవ్వి అందులో నుండి నీటి సరఫరాతో పంటలు పండించుకుంటున్నారు. ముచ్చర పల్లి గ్రామానికి చెందిన మాధు శ్రీకాంత్ రెడ్డి వృత్తిరీత్యా హైదరాబాద్ లోని తుర్కఎంజాల్ లో నివాసం ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు. గ్రామంలో ఉన్న తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నా దృష్ట్యా శనివారం రాత్రి గ్రామానికి చేరుకున్నారు. ఆదివారం తన స్వంత పొలం చూద్దామని మని పిల్లలతో కలిసి వెళ్ళాడు. పిల్లలు ఆడుకుంటూ బాల్ విసురగా నీటి గుంతలో పడింది. అది తీయడానికి ముందుగా వెల్లిన మాధు శ్రీమాన్య దిగగా ఈత రాక మునుగుతున్న క్రమంలో ఒకరి వెంట ఒకరు దిగి ముగ్గురు ప్రాణాలు పొగ కేకలు వినీ అక్కడే ఉన్న శ్రీకాంత్ రెడ్డి గుంత వద్దకు చేరుకొని కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే వారు మృతి చెందారు. శ్రీకాంత్ రెడ్డి కుమార్తె మాధు సిరి (14), కుమారుడు శ్రీమాన్య (12) శ్రీకాంత్ రెడ్డి అక్క కుమార్తె రంగారెడ్డి జిల్లా రావిరాలకు చెందిన స్నేహ (16) లు మృతి చెందారు. శ్రీకాంత్ రెడ్డికి చెందిన ఇద్దరు పిల్లలు (సిరి, శ్రీమన్య) ఒకేసారి మృతి చెందడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని పరిస్థితి నెలకొందని, అల్లారుముద్దుగా పెరిగిన పిల్లలు కళ్లముందే నిర్జీవంగా పడి ఉండటంతో తల్లిదండ్రుల రోదనలు అక్కడి వారిని కలచివేశాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణదేవ తెల్లవారు. మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతులకు ఘనంగా నివాళ్ళు అర్పించారు.

## లింగాల రేంజ్ లో విస్తరంగా వన్యప్రాణుల సంచారం

- టైగర్ సంరక్షణకు లింగాల రేంజ్ అనుకూలమైన కీలక ప్రాంతం
- ముగిసిన వన్యప్రాణుల గణన: ఎఫ్ఆర్ఓ ఈశ్వర్



**లింగాల, సూర్య న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలోని లింగాల రేంజ్ లో వన్యప్రాణులు విస్తారంగా సంచరిస్తున్నాయని ఎఫ్ఆర్ఓ ఈశ్వర్ తెలిపారు. అచ్చంపేట డివిజన్ పరిధిలోని లింగాల రేంజ్?లో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026 కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా రాయవరం బేస్ క్యాంపులో ఆయన మాట్లాడుతూ లింగాల రేంజ్ మొత్తం 15 వేల హెక్టార్ల విస్తీర్ణం కలిగి ఉండగా, ఇది 4 సెక్షన్లు, 13 బీట్స్?గా విభజించబడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో భౌరమ్మ టైగర్, ఎఫ్--18 టైగర్ దాని పిల్లలు, అలాగే ఎం --19 నంబర్ టైగర్ స్వేచ్ఛగా సంచరిస్తున్నట్లు సర్వేలో నిర్ధారణ అయిందని తెలిపారు. లింగాల రేంజ్ టైగర్ల నివాసం మరియు సంతానోత్పత్తికి అనుకూలమైన ప్రాంతంగా ఉందన్నారు.అలాగే ఈ రేంజ్?లో చిరుతపులులు, అడవి పిల్లులు, ఎలుగుబండ్లు వంటి మాంసాహార జంతువులతో పాటు చుక్కల దుప్పులు, మాన్లు, అడవి పందులు, నీలిగాయి, ముళ్ల పందులు వంటి శాకాహార జంతువులు కూడా విస్తారంగా ఉన్నట్లు తెలిపారు. సర్వే సందర్భంగా పులులు, చిరుతపులులకు సంబంధించిన పాదముద్రలు, స్కాట్ (పేడ) తదితర జీవచిహ్నాలను శాస్త్రీయంగా నమోదు చేశామని చెప్పారు. ఘనమైన అరణ్య విస్తీర్ణం మరియు సహజ నీటి వనరుల వల్ల అక్కడక్కడ సోలార్ బోర్ వేసి నీటి కుంటలు వేయడం తో లింగాల రేంజ్ టైగర్ సంరక్షణకు కీలక ప్రాంతంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ఎఫ్?ఆర్?ఓ ఈశ్వర్ లింగాల ఆధ్వర్యంలో అటవీ అధికారులు, సిబ్బంది, బేస్ క్యాంప్ వాచర్లు, వాలంటీర్ల సహకారంతో విజయవంతంగా పూర్తయింది.

## క్రీడలతో మానసికోల్లాసం - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.మండలంలోని కొల్లూరులో పూలే,అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24,25వ,తేదీలలో రాష్ట్రస్థాయి నిర్వహిస్తున్న,ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీల ద్వారా యువతలో స్నేహభావం పెరుగుతుందని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మారెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడేమోని నర్సింలు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,నాగిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు సేవ్యానాయక్,రంజిత్ గౌడ్, రవి, భీమయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, చందర్ నాయక్, మాజీ సర్పంచులు రాజు, రఘుగుప్త, ఖాజా మైనుద్దీన్, రమేష్, ఏ.జగన్, కృష్ణాగౌడ్, బి.జగన్,ఎస్.కృష్ణ, రమేష్ గౌడ్, ఆంజనేయులు, బాలకిష్టయ్య, వెంకటేష్, నరేష్, రవి, జహంగీర్, శేఖర్, గౌరయ్య, రాములుగౌడ్, రాజు, శ్రీను, క్రీడాకారులు గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పురాతన రామలింగేశ్వరాలయం పునర్నిర్మాణానికి పూజలు నిర్వహించిన గ్రామస్థులు



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల పెద్ద చెరువు కట్టపై కాకతీయుల కాలంలో నిర్మించినట్లు చెప్పబడుతున్న మహిమాన్విత పురాతన శివాలయం, చెన్నకేశవ స్వామి దేవాలయాలను పునర్నిర్మించాలని గ్రామస్తులు రథసప్తమి సందర్భంగా ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాలను ప్రారంభించారు.



కాగా ఒకప్పుడు సప్తహాలు, భజనలు, నిత్య పూజలు జరిగే దేవాలయం గుప్త నిధుల వేటగాళ్ల తవ్వకాలతో శిథిలావస్థకు చేరుకున్నది. ఇప్పుడు దాతల సహకారంతో దేవాలయం పునర్నిర్మాణానికి నోచుకుంటుండడంతో గ్రామ యువకులు, పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి దశరథ్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయి, జితేందర్ రెడ్డి, విజయమోన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, మహేష్ యాదవ్, శరత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేష్, ఎల్లయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు మానవుని జన్మ హక్కు : తాహసిల్దార్ స్వప్న



**మిడ్జిల్ సూర్య న్యూస్:** జనవరి 25 ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలతో తాహసిల్దార్ స్వప్న ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు మానవ జన్మ హక్కు భారత దేశ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా ముఖ్యమైనదని ప్రతి పౌరుడు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండి ఎన్నికలలో ఓటు హక్కు ను వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు అవ్వాలని కోరారు. విద్యార్థులు ఓటు హక్కు పై అవగాహన పెంచుకొని ఓటు యొక్క ప్రాముఖ్యతను ఇతరులకు తెలియజేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల శంకర్, నాయకులు బాల్రెడ్డి, జాంగిర్, వెంకటయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘు, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, జిపిఓ ఆంజనేయులు, వీఆర్ఏ మల్లేష్, గౌస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ రిపోర్టర్ సత్తార్ కు ఏపీ జే అబ్దుల్ కలాం టాలెంట్ అవార్డు



**జడ్చర్ల సూర్య న్యూస్:** రోజనామా పత్రికకు జడ్చర్ల ప్రతినిధి గా పనిచేస్తున్న మహమ్మద్ సత్తార్ ఆశిక్ ని ఏపీ జే అబ్దుల్ కలాం టాలెంట్ బెస్ట్ అవార్డు - 2026తో సత్కరించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ లోని బషీర్?బాగ్ ప్రెస్?క్లబ్ ఆడిటోరియంలో ఏపీ జే అబ్దుల్ కలాం రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు సయ్యద్ షెరైన్ సుల్తానా మహమ్మద్ సత్తార్ ఆశిక్‌కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో లిమహమ్మద్ ఖర్జ్ ఖాన్ (సీనియర్ కాంగ్రెస్ నాయకులు)లితో పాటు పలువురు రాజకీయ, సామాజిక, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహమ్మద్ సత్తార్ ఆశిక్ ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకొస్తూ నిజాయితీతో జర్నలిజం చేస్తున్నారని ప్రశంసించారు. అవార్డు అందుకున్న అనంతరం మహమ్మద్ సత్తార్ ఆశిక్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతతో ప్రజాసేవ చేయడానికి ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ కరాటే కుంగు : పూ నేర్చుకోవాలి కరాటే మాస్టర్ రాఘవేందర్ గౌడ్.



**కోయిలకొండ సూర్య న్యూస్:** సమాజంలో ఉన్న ప్రతి యువత , విద్యార్థులు కరాటే కుంగు : పూ నేర్చుకోవడం వలన ఆత్మరక్షణ ఉంటుందని మాస్టర్ రాఘవేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలామందికి కరెక్టే శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. శిక్షణ పూర్తయిన వారికి కరెటేకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇప్పించడం జరిగింది అని తెలిపారు. శిక్షణ పొందే వారు 9441118680 ఈ ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# శంకుస్థాపనల కోసం అంత కక్కుర్తి ఎందుకు..?

**- ఓట్ల కోసం జూటా మాటలు**

**- కేంద్రం నిధులతోనే అభివృద్ధి**

**- ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు**

**- ఎం పి.డి.కే.అరుణ**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కేంద్రం ఇచ్చిన నిధులతో చేపట్టే పనులకు కనీసం తనకు సమాచారం ఇవ్వకుండా మంత్రులు ఎమ్మెల్యేలు శంకుస్థాపనలు చేసే కక్కుర్తి ఎందుకు అని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి.కే.అరుణ ప్రశ్నించారు.ఆదివారం నారాయణపేట లో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ లలో కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చిన పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు.అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లీ గవ్వ ఇవ్వలేదని విమర్శించారు.మాటలు మాత్రం కోట్లు చేతల్లో చిల్లీ గవ్వలేదని అన్నారు.అభివృద్ది చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తున్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడుతు న్నారని అన్నారు. గతంలో గత మంత్రులు పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 20 కోట్లు ప్రకటించారనీ గుర్తు చేశారు.ఇప్పటికి వరకు ఒక్క పైసా ఇవ్వలేదన్నారు.ప్రస్తుతం మంత్రి శ్రీహరి వారితో పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 30 కోట్లు ఇస్తామంటున్నారనీ ఎలా నమ్ముతారని ప్రశ్నించారు.అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే దానిని రాష్ట్ర ప్రభు త్వం ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తూ మంత్రు లు,ఎమ్మెల్యేలు చేస్తు తప్పు డు ప్రచారం చేసుకుంటు న్నారనీ మండిపడ్డారు. అమృత్ పథకానికి నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయో కూడా అవగాహన లేకుండా మాట్లాడు తున్నారనీ విమ ర్శించారు.అమృత్ పథకంలో అభివృద్ధి పనులకు కేంద్రం తన వాటా ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా పెండిం గ్ లో పెడుతుందనీ అన్నారు. ఆత్మకూరు లో అమృత్ పథకం నిధుల కింద మంజూ రు అయిన అభివృద్ధి పనుల కు నిన్న మంత్రి హడావిడిగా రాత్రికి రాత్రి శిలాఫలకం వేసి ఉదయం శంకుస్థాపనలు చేసి టెంకాయలు కొట్టాల్సిన కక్కుర్తి ఎందుకు అని ప్రశ్నించారు.ఎంపీగా తమకు ప్రోటోకాల్ ఇవ్వడంలేదని, కనీస సమాచారం అందించ డం లేదని ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని చెప్పా ల్సిన కక్కుర్తి హడావిడి మంత్రులకు ఎందుకనీ ప్రశ్నించారు.కేంద్రానికి పన్ను లు కడితే ఇస్తుందనీ ఆ నిధు లే రాష్ట్రానికి వస్తున్నా యని అని కొందరు మాట్లాడుతు న్నారనీ అన్నారు.తెలంగాణ దేశంలో ఉందా లేదా అని అడుగుతున్నానని అన్నారు. ప్రజలు కడుతున్న పన్నుల నుంచి కాకుండా కాంగ్రెస్ నేత ల ఇండ్ల నుంచి ఆస్తులుఅమ్మి రాష్ట్ర ప్రభుత్వం నడుపుతు న్నారాచెప్పాలన్నారు.ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం లేకుండా ఇస్తుందనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడంలో ఆలస్యం చేస్తుందనీఅభివృద్ధి కుంటు పడుతుందనీ విమర్శించారు. కేంద్రం ఇచ్చే నిధులు మేము చెప్పుకుంటాం రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన నిధులు మీరు చెప్పి దమ్ముంటే ఓట్లు అడ గండి అని సవాల్ చేశారు. రాజకీయాలు కాదు, అభి వృద్ధి కోసం పార్టీలకు అతీ తంగా కలసి పని చేయాల న్నారు.అభివృద్ధి లో మార్పు చూపారా..? అవినీతిలో మార్పు చూపారా..? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందేనని అన్నారు.ప్రజలను మోసం చేసే స్టైల్ లో మాత్రమే మార్పు తెచ్చారనీ అన్నారు. కాంగ్రెస్ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరిగే లక్ష్యంతో మోదీ సర్కార్ పని చేస్తుం దన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో 2047 నాటికి ప్రపం చ దేశాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పని చేస్తున్నారన్నారు.ప్రధాని మోదీ లక్ష్యం నెరవేర్చే విధం గా మున్సిపాలిటీల అభివృద్ధి చేసే అవకాశం బీజేపీ కి ఇవ్వాలని కోరారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో నారాయణపేట జిల్లా తొలగి స్తారనే ప్రచారం జరుగు తుందన్నారు.నారాయణపేట జిల్లా తొలగిస్తేఊరుకునేది లేదనీ,నారాయణను జిల్లా కేంద్రం తరలిపోకుండా పెద్ద ఎత్తున పోరాటం చేసే శక్తి, అడ్డుకునే శక్తి బీజేపీకి మాత్రమే ఉందనీ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నారు.ఈసమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,ఎన్నికల ఇంఛార్జి శ్రీకాంత్,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,నాయకులు మిర్చి వెంకటయ్య,శంకు ఉమేష్ ,సత్య రఘుపాల్ , పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరాంగాపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ ఆర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్ఓ రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును తప్పక వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్ రాజు, అధికారులు, సిబ్బంది సర్పంచ్ మద్దిలేటి, ఉపసర్పంచ్ కాజా, వార్డు సభ్యులు, శ్రీహరి రాజ్ రాజేంద్రప్రసాద్, తదితరులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి సుడిగాలి పర్యటన

**- పల్లు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**- జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ లో రూ.1.75 కోట్లతో నూతన షేడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల సూర్య న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్?లో రూ.1.76 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న షేడ్ నిర్మాణానికి శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆదివారం జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలలో మాజీ ఎమ్మెల్యే ఒక్క షెడ్ అయిన నిర్మాణం చేయలేదని విమర్శించారు. జడ్చర్లకు రావాల్సిన సుమారు 30 కోట్ల మూడా (వీఖణూ) నిధులను సంతకం చేసి మహబూబ్‌నగర్‌కు మళ్లించారని ఆరోపించారు.ఇందులో మన వాటా కూడా సంతకం పెట్టి మహబూబ్నగర్ జిల్లా కి ఇచ్చేశారని తెలిపారు.జడ్చర్ల కి ×××ు కళాశాల మంజూరు అయినప్పుడు సంతోషించాల్సింది పోయి, కమిషన్ల కోసం ఉదండాపూర్ విషయాన్ని ప్రస్తావించడం దురదృష్టకరమని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యేకు లేదని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి కోసం తమ మాజీ సీఎంను ఒక్కరోజైనా కలిశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి గారు తమ అభ్యర్థనలను సానుకూలంగా స్వీకరించి వెంటనే మంజూరు చేస్తారని తెలిపారు.“మా కార్యకర్తలు నా దగ్గరకు వచ్చేది అభివృద్ధి కోసం పోరాడటానికే, కానీ మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలు భూకబ్జాల కోసం మాత్రమే పోరాడుతుంటారు” అని వ్యాఖ్యానించారు. నాయకుడి ప్రవర్తన ఎలా ఉంటే, అతని కార్యకర్తల ప్రవర్తన కూడా అలానే ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.





మార్కెట్ కమిటీ ప్రతినిధుల కోరిక మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని కలిసి, మొదటి విడతలో కొత్త షెడ్ మంజూరు చేయించామని, రెండో విడతలో పాత షెడ్ల పునర్నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈరోజు మంత్రి 1.75 కోట్ల రూపాయలతో షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ూవీజ మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని మున్నూరు గ్రామానికి చెందిన హర్ష యాదవ్(35) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయల పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మమత సుమిత్ర సత్యన్న స్వామి కావాలి రాములు చిన్న నరసింహ అంజి యాదవ్ తదితరులున్నారు.

## ప్రాథమిక పాఠశాలకు జంగం శివ విద్య సామాగ్రి విరాళం



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ఎనిమిదో వార్డు సభ్యుడు జంగం శివ ఆదివారం రూపాయలు ఐదువేల విలువైన పలుకలు నోటుబుక్స్ పెన్సిల్ బాక్స్ లు పెన్నులు కొనుగోలు చేసి విరాళంగా అందించారు ఈ విద్యాసామాగ్రిని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించే కార్యక్రమంలో విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి ఇటువంటి విద్య సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభినందించారు.

## ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి సూర్య గంగమ్మ రవి



16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని పెద్దమందడి గ్రామంలో ఆదివారం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంతో ఓటు హక్కు కీలకమని ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ గంగమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగమ్మ తో పాటు గ్రామ పెద్దలు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు.

## జాతీయ ఎన్నికల దినోత్సవం ప్రాథమిక పాఠశాల, కొప్పునూర్



**చిన్నంబావి /సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం కొప్పునూర్‌లో జాతీయ ఎన్నికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే జనవరి 25న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు విద్యార్థులకు జాతీయ ఎన్నికల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ స్థాపించబడినదని, ఆ చారిత్రక రోజును గుర్తు చేసుకుంటూ ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో జాతీయ ఎన్నికల దినోత్సవంగా ప్రకటించినట్లు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రతి పౌరుడి బాధ్యత, న్యాయమైన ఎన్నికల అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు మధు, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలి... డబ్బులకు ఓటు వేయవద్దు:మానవ హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు మందడి రాజకుమార్



**కొత్తకోట సూర్య న్యూస్ :** కొత్తకోట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానవ హక్కుల సేవా సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు మందడి రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. పార్టీలకతీతంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యావంతులు తమ తోటి వారికీ ఓటు హక్కు విలువను తెలియజేయాలని అన్నారు. పార్టీని కాకుండా వ్యక్తిని చూసి, నమ్మకంతో తమ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగల వ్యక్తికే ఓటు వేయాలని సూచించారు. మద్యానికి, డబ్బులకు లొంగి తమ అమూల్యమైన ఓటును వృథా చేసుకోవద్దని, అభివృద్ధికి నిజంగా కృషి చేసే వారిని గుర్తించి వారికే ఓటు వేయాలని తెలిపారు. వృద్ధులు, యువతీ యువకులు అందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీ పరిశీలన : 2 వ వార్డ్, ఓటర్లు

**ఆత్మకూరు, సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల దృశ్య వార్డుల పరిశీలన కొనసాగింది. ఆత్మకూరు మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు కలవు వాటిలో రెండవ వార్డ్ శివాజీ నగర్, జమీందార్ వీధి, నేతాజీ నగర్ కలిసి ఉన్నాయి. ముఖ్యమైన సమస్యలు రెండో వార్డులో కటిక వీధిలో మటన్ మార్కెట్ లో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని కాలనీవాసులు తెలిపారు. జమీదారి వీధిలో కొన్ని ప్రదేశాలు నీరు రావడంలేదని కాలనీవాసులు తెలిపారు. నేతాజీ నగర్ లో కాలనీ లోపలి భాగంలోని సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ఆ కాలనీవాసులు కోరారు. ప్రధాన డిమాండ్లు వార్డుల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వార్డులోని సాధికార శిథిలావస్థలో ఉన్నందున కొత్తగా షార్ధికార ఏర్పాటు చేయాలని వార్డులలో ఇండ్లు ఇబ్బందిగా ఉన్నందున ఇల్లు నిర్మించడానికి స్థలాలు ఏర్పాటు చేసి ఇల్లు మంజూరు చేయాలని వార్డు ప్రజలు కోరుచున్నారు. 1.40 పనులు పూర్తి చేశాము. ఇదివరకు రెండో వార్డు కౌన్సిలర్ గా మార్కెట్ కమిటీ చైర్మన్గా విధులు నిర్వహించి అనేక పనులు చేయడం జరిగింది. 1.40 రూపాయల వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడం జరిగింది. బి మాజీ కౌన్సిలర్ చైర్మన్ గాయత్రి రవికుమార్. నూతన పనులకు శ్రీకారం ప్రస్తుతం నూతన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో, రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిట శ్రీహరి ఆధ్వర్యంలో, నూతన పనులకు నిధులు మంజూరు చేయడం








గాయత్రి రవికుమార్, చైర్మన్ మాజీ వార్డ్ కౌన్సిలర్



మెకానిక్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తాం. బి మెకానిక్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.

---

## లేబర్ కోడ్ ల రద్దుకై ఫిబ్రవరి 12న...జాతీయ సార్వత్రిక సమ్మె.

- **ఆత్మకూరు ఆసుపత్రి పడకల తగ్గింపు సంబంధం లేకుండా కార్మికులకు పూర్తిస్థాయి వేతనం అందించాలి.**
- **పి.సురేష్ ,తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి**
- **ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ.**




**ఆత్మకూరు /సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ల రద్దుకై ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జాతీయ సార్వత్రిక సమ్మె కార్మిక నగరా మోగిస్తున్నామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి?సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టు పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ కార్మికుల ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి అనంతరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆసుపత్రి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటరీ, భద్రత, రోగి సంరక్షణ నిర్వహణ చూసే ఏజెన్సీ మూడేళ్ల కాల పరిమితి ముగిసిపోయాయని తక్షణమే నూతన టెండర్లు నోటిఫికేషన్ విడుదల చేసి ఆసుపత్రి కార్మికులకు 26,000 కనీస వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పడకలు సామర్థ్యం తగ్గిందని నెపంతో కార్మికుల వేతనాలు 11వేలు చెల్లిస్తున్న వేతనాల నుండి 7500 కు తగ్గించారని దీనితో కార్మికుల తీవ్రమైన ఆర్థిక దోపిడికి పని భారానికి గురవుతున్నారని అన్నారు. ఆరు నెలలుగా తగ్గించి చెల్లించిన వేతనాలను మొత్తం ఏరియర్స్ తో చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో సమ్మెలోకి వెళ్ళుతామని ఇప్పటికే వైద్యశాఖ అధికారులకు నోటీసులు అందజేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.డి సత్తార్,మోహినిద్దీన్, బాలరాజ్, శ్రీకాంత్, బాలకృష్టమ్మ, తిరుపతమ్మ, బాలకృష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

---

## త్వరలో వనపర్తి పట్టణంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం

- **రూ.10 లక్షల వ్యయంతో జంగిడిపురంలోని యాదవ కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘరెడ్డి**

సూర్య, వనపర్తి ప్రతినిధి : త్వరలోనే వనపర్తి పట్టణ నడిబొడ్డున శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం చేపట్టేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జంగిడిపురం లోని యాదవ కమ్యూనిటీ హాల్ కు సంబంధించి పై అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యాదవుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది మోహన్ యాదవ్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు, ఎల్ఐసి కృష్ణ, నక్క రాములు, జంపన్న, రవి యాదవ్, నాగేంద్ర యాదవ్, రాముడు యాదవ్ యాదవ కమ్యూనిటీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



---

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలంలో ఆదివారం రోజు రథసప్తమి పండుగను సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ శ్రీ భూ నిలా సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఉదయము విశ్వక్సేన పూజ పుణ్యావాచన స్వామివారి మూలవిరాట ఉత్సవామూర్తుల తీర్మంజనం అలంకరణ పుష్పార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాద గోష్టి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు లగి శెట్టి శివరాజు దంపతులు కళ్యాణం లో కూర్చున్నారు పూజారులు ఆగమం సుందరాచార్యులు ఆగమం గోపాలాచార్యులు తిరునగరి రాఘవేంద్ర ఆచార్యులు తిరునగరి పవనాచార్యులు పూజలు గావించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళల భక్తులు పాల్గొన్నారు.

## జనసేన మునిసిపోల్స్ శంఖారావం



**కొత్తకోట సూర్య న్యూస్:** కొత్తకోట పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మునిసి పోల్స్ శంఖారావం పేరిట రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జనసేన పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తెలిపారు. కొత్తకోట పట్టణంలో ఆరో వార్డులో కొమ్మునురి శ్యాం కుమార్ ఆధ్వర్యంలో జనసేన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి ముమ్మాడి ప్రేమ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక మునిసిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేస్తుందని ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వడమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీలలోని సమస్యలపై యువత పోరాటం చేసి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా పోరాడి సాధించుకోవాలని అన్నారు తెలంగాణ ఉద్యమ నేపథ్యం ఉన్న రాష్ట్రం కాబట్టి జనసేన పార్టీ సిద్ధాంతం పట్ల యువత ఆకర్షితు లవుతున్నారని రాబోయే ఎన్నికల్లో గెలిపె ధ్యేయంగా పనిచేసి జనసేన పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆరో వార్డు నుండి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొమ్మునూరి అన్నమ్మ శ్యాం కుమార్ రాములు నరసింహ అభిలాష్ శేఖర్ పెద్ద రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరుకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ,వాలీబాల్ కోచ్ ఖాదర్ తెలిపారు. మహబూబ్నగర్లో ఉమ్మడి జిల్లా లో జరిగిన పోటీలలో, రాష్ట్రస్థాయికి ఆత్మకూరు పట్టణానికి చెందిన కావ్య ,బిందు ,చంద్రిక ,సహస్ర మొదలగు విద్యార్థినిలు ఎంపికైనట్లు తెలిపారు. వీరు వచ్చేనెల 6, 7 ,8, తేదీలలో నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఆత్మకూరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపిక కావడంపై పట్టణవాసులు అభినందనలు తెలిపారు.

## మారుమ్రోగినశివ నామ స్మరణం. 200మంది శివ స్వాములకు అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని తీర్థం బావి శివాలయంసన్నిదానం గురుస్వాములు వెంకటప్ప లింగప్ప ఆధ్వర్యంలో 200మంది శివస్వాముల శరణ ఘోషలతో భజన సంకీర్తనలతో ఖడ్గవిన్యాసాలతో స్వామివారి శివలింగా నికి మహా అభిషేకం బిల్వర్చన మహా అలంకరణ నైవేద్యం మహా మంగళహారతి స్వాముల తోపాటు భక్తులకు అన్నప్రసద వితరణ అనంతరం 30మంది గురుస్వాములను శాలవాలతో ఘనంగా సత్కరించారు ఈకార్య కార్యక్రమంలో గురుస్వాములు సంగ ఓంప్రకాష్ గిరి బండి ఆనంద్ పరిసర ప్రాంతల గురుస్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

**జాజాపూర్ లో శివ స్వాముల పడిపూజ :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో శివ స్వాముల పడిపూజ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది ఈ పడిపూజ గురు స్వామి డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుద్ధి రాకేష్ ఇంట్లో శివ స్వాముల పడిపూజ కార్యక్రమం ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ పడిపూజ కార్యక్రమంలో శివలింగానికి అభిషేకం తేనే అభిషేకం భస్మాభిషేకం చందన అభిషేకం లతోపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు లతోపాటు శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండలంలోని మల్లాపూర్, బోయిన్ పల్లి గ్రామాలలో రథసప్తమి సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జాంగిర్, శివ ప్రసాద్, జహీర్ కుమార్ రెడ్డి, అయ్యన్న గౌడు, కొప్పుల బంగారు, సైదులు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జములమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సిలో వెలసిన శ్రీ శ్రీ జములమ్మ అమ్మవారి 10 వ జాతర మహోత్సవం పురస్కరించుకొని నేటి నుంచి రెండు రోజుల పాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 26 సోమవారం ఉదయం 7 గంటలకు అమ్మవారికి గంగాస్నానం, ప్రత్యేక పూజలు ,పూజారి ఇంటి నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహం పల్లకి సేవ, కార్యక్రమాలతో పాటు సాయంత్రం 5 గంటలకు ప్రభోత్సవం, అదేవిధంగా 27 మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు భక్తిశ్రద్ధలతో రథోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో మహిళలు మాత్రమే రథోత్సవాని ముందుకు లాగడం ఓ ప్రత్యేకత. ఆయా పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్ లకు సన్మానం



**కొల్లాపూర్/కోడేరు :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన తెనుగోళ్ళ ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన సభ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గంగమ్మ గుడి దగ్గర తాలూకా లోని జరిగినటువంటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన తెనుగోళ్ళ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భయ్య వెంకటస్వామి, తెనుగోళ్ళ వివిధ స్థాయిల నాయకులు, వివిధ మండల తెనుగోళ్ళ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజలో విషాదం: డ్యాన్స్ మాస్టర్ సందీప్ గుండెపోటుతో అకాల మరణం



**ఐజ సూర్య న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం విద్యార్థులను సిద్ధం చేస్తూ, అందరిలో ఉత్సాహం నింపిన ఆ యువకుడు అంతలోనే అనంత లోకాలకు వెళ్ళిపోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఐజ పట్టణానికి చెందిన ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ సందీప్ ఆదివారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. రేపు జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల (రిపబ్లిక్ డే) సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్ శిక్షణ ఇచ్చేందుకు సందీప్ వెళ్లారు. విద్యార్థులకు డ్యాన్స్ నేర్పించి, ఉత్సాహంగా బయటకు వచ్చిన కొద్దిసేపటికే ఆయన ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. గమనించిన వారు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చిన్న వయసులోనే ఎంతో మంది విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దిన సందీప్ యూట్యూబ్లో ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో యాక్టివ్ గా ఉండే వ్యక్తి మృతి చెందారన్న వార్త తెలియగానే పట్టణ ప్రజలు, విద్యార్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతితో ఐజ పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ కళాకారుడిని కోల్పోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం - ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్



**కృష్ణ సూర్య న్యూస్ :** ప్రజాస్వామ్యం బలోపేతానికి ప్రతి ఓటు కీలకం ,ఓటు వజ్రాయుధంతో సమానం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ముడుమాల్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ, గ్రాపంచాయతీ కార్యాలయం సిబ్బంది, గ్రామప్రజలు,రాజకీయ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు పురవీధుల గుండా ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది వంటిది. ఓటు హక్కు పొందడం,వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత ఓటర్లు డబ్బుకు ,మద్యానికి ఇతర ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా కులం, మతం, జాతి, వర్గం, భాష ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును ఎన్నికల్లో వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆనంతరం ఓటర్ల పై ప్రతిజ్ఞ చేయించారు? ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్, జిపిఓ సునీత,వార్డు సభ్యులు తాయప్ప,బిఎల్ ఓ లు కవిత, సునీత, వెంకటేశ్వరమ్మ, రాజకీయ నాయకులు దండు రాఘవేంద్ర, నరేందర్, శివ, రంగప్ప ,హనుమంతు, సిబ్బంది మహదేవ్, బీరప్ప, శిరీష, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటి నీట్ లో మెరిసిన డా. వంశీ ప్రియ



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ సాయి వంశీ ప్రియ వైద్య కోర్సుకు చెందిన సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకును పొంది పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. మహబూబ్నగర్ లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులైన యాదయ్య, విజయలక్ష్మి కుమార్తె డాక్టర్ సాయి వంశీ ప్రియ గత నెలలో నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ నీట్ ప్రవేశ పరీక్షలో గైనకాలజీ విభాగం లో 173 ఆల్ ఇండియా ర్యాంకును సాధించడం గమనార్హం. ఈ కోర్సు ద్వారా ఇన్ ఫర్టిలిటీ కోర్సు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సేవలు అందిస్తానని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. ఈమె ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు మహబూబ్నగర్ పట్టణంలో, 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు హైదరాబాదులోని శ్రీ చైతన్య సంస్థలో విద్యను అభ్యసించారు. సైన్స్ విభాగం 2016 ఎంసెట్లో 140 ర్యాంక్ సాధించి టాపర్గా నిలిచారు. అదే ఏడాది ఎయిమ్స్ ప్రత్యేక ప్రవేశ పరీక్షలో 1400 ఆల్ ఇండియా ర్యాంకును సాధించి రాయపూర్ లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం ఎం ఎస్ ( గైనకాలజీ) ఉస్మానియాలో పూర్తిచేసి ప్రస్తుతం సీనియర్ రెసిడెన్సి గా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంతో కఠిన తరమైన పరీక్షల్లో మంచి ర్యాంకును సాధించటం పాలమూరు పట్టణానికి గర్వకారణమని పలువురు ప్రముఖులు అభినందించి హర్షం ప్రకటించారు.

## దేశ భవిష్యత్తును మార్చేది : ఓటు హక్కు తాహసిల్దార్ కె ఎల్లన్న



**చిన్న చింతకుంట.సూర్య న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తహసిల్దార్ సిబ్బంది గ్రామస్తుల తో తహసిల్దార్ కే ఎల్లన్న ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు మానవ జన్మ హక్కు భారత దేశ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా ముఖ్యమైనదని ప్రతి పౌరుడు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండి ఎన్నికలలో ఓటు హక్కు ను వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు అవ్వాలని కోరారు. విద్యార్థులు ఓటు హక్కు పై అవగాహన పెంచుకొని ఓటు యొక్క ప్రాముఖ్యతను ఇతరులకు తెలియజేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల గిర్ధవర్లు, తిరుపతి, అమేర్ అహ్మద్ జిపిఓ లు అనిత, వనిత, దేశన్న, రాములు, బాలయ్య, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డీకే అరుణ



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లావాసి డా విజయానంద్ రెడ్డికి పద్మ అవార్డు గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ అత్యున్నత పురస్కారాలు పద్మ అవార్డులు అందుకున్న అందరికి ఎంపీ దికే అరుణ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు.ఐదు మందికి పద్మవిభూషణ్,13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు దక్కడం గొప్ప గౌరవం.వివిధ రంగాలలో వారందరూ అందించిన విశేష సేవలను గుర్తించి పద్మ అవార్డులతో సత్కరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణకు 7, ఆంధ్రప్రదేశ్ కు 4 పద్మ అవార్డులు రావడం తెలుగు ప్రజలకు గర్వకారణం అన్నారు. పాలమూరు వాసి,ప్రముఖ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి గారికి పద్మశ్రీ రావడం అభినందనీయం. అనేక మందికి నిరుపేద క్యాన్సర్ బాధితులకు ఉచితంగా ట్రీట్మెంట్ అందించిన, వైద్య రంగంలో విశేష సేవలందించారని అన్నారు. కళావిభాగంలో దీపికారెడ్డి పద్మశ్రీ రావడం సంతోషం కలిగించిందని ఎంపీ అన్నారు. కూచిపూడి నాట్యంతో దీపికారెడ్డి అనేక వేదికల పైన ప్రదర్శనలు ఇచ్చారని గుర్తు చేశారు.కళారంగంలో ధర్మేంద్ర సింగ్ డియోల్ పద్మవిభూషణ్.. మమ్ముట్టి గారికి పద్మభూషణ్.. రాజేంద్రప్రసాద్ ,మురళీమోహన్లకు పద్మశ్రీ పురస్కారాలు రావడం సంతోషమన్నారు. కళారంగానికి అందించిన సేవలకు దక్కిన గొప్ప గౌరవం అన్నారు.

## మల్దకల్ లో వీధి కుక్కలకు వింత వ్యాధి : చర్యలు తీసుకోండి



**మల్దకల్ సూర్య న్యూస్:** వీధి కుక్కలకు వింత వ్యాధి చోకి అది ప్రాణాంతకంగా మారింది. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వీధులలో కుక్కలకు అంటువ్యాధి సోకి భరించలేని దురదతో మరణిస్తున్నాయి. కుక్కలకు సోకిన అంటువ్యాధి ఏమిటో దానికి పరిష్కారం ఎవ్వరు చూపుతారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కుక్కలకు వచ్చిన వ్యాధి గాలి ద్వారా ప్రజలకు అంటుకునే ప్రమాదం ఉందని పలువురు భయాందోళన చెందుతున్నారు. ఏ వీధిలో చూసిన ఇటువంటి అంటువ్యాధి కలిగిన కుక్కలే దర్శనమిస్తున్నాయి. ఆ వ్యాధిని పలువురు "ఏనుగు గజ్జి"అని పిలుస్తున్నారు. అది సాధారణ వ్యాధి కాదని ప్రజలు అంటుకునే ప్రమాదం ఉన్నదని భయాందోళన చెందుతున్నారు. ఒకవేళ ప్రజలకు చోకితే త్వరగా తగ్గే పరిస్థితి ఉండదని భయపడుతున్నారు. కుక్కలకు సోకిన ఈ వింత అంటూ వ్యాధిని పశు వైద్యులు గుర్తించి ఆ వ్యాధిని నిర్ధారణ చేసి సరైన వైద్యం అందించాలని కోరుతున్నారు. మనుషులకు చోకిన తర్వాత దాన్ని తగ్గించడం కష్టంగా మారుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## 27న సదస్సు

**పాలమూరు సూర్య న్యూస్:** ఫిబ్రవరి 12న జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ ఈ నెల 27 న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించనున్నట్టు ట్రేడ్ యూనియన్ల జేఏసీ నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, పి సురేష్, సాంబశివుడు, ఎం రామ్మోహన్, రాజు, నగేష్, ధన్వాడ రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరగనున్న జిల్లా ఐక్య సదస్సుకు ఆయా సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతారని ,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, ఈ సదస్సు ద్వారా కార్మిక కర్షక వర్గానికి పిలుపునిస్తారని పేర్కొన్నారు.ఆయా సంఘాల గ్రామ, మండల ,జిల్లా స్థాయి నాయకత్వం అందరూ పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.

## జుంటుపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్థమాల శివదీక్ష మలధారణ చేసిన శివస్వాములు





**యాలాల మేజర్ న్యూస్: (జనవరి 25)** శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దగ్గర శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివభక్తులు అర్థమాల శివదీక్షను రాజు స్వామి జంగం బిచ్చయ్య స్వామి ఆధ్వర్యంలో అక్కంపల్లి గ్రామనికి చెందిన భక్తిశ్రద్ధలతో స్వీకరిం చారు. ఈ సందర్భంగా శివస్వాములు మలధారణ చేసి,నియమ నిష్ఠలతో దీక్ష ప్రారంభించారు. శివనామస్మరణ, ఉపవాసాలు, పూజలు,అభిషేకాలు నిర్వహిస్తూ శివస్వాములు పరమేశ్వరుని అనుగ్రహం కోసం ప్రార్థనలు చేశారు. అర్థమాల దీక్షతో మనస్సు పవిత్రమవుతుందని,శివభక్తి ద్వారా ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని శివస్వాములు తెలిపారు.శివాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివస్వాములకు ఆశీర్వాదాలు అందించారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు





**దౌల్తాబాద్ మేజర్ న్యూస్:** మండలంలోని ఇండాపూర్ గ్రామంలో అల్లరయప్ప దేవాలయం అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పట్టణం. గణేశ స్తోత్రం. సూర్యాష్టకం భక్తిశ్రద్ధలతో ఓంకారంతో సమూహంగా హనుమాన్ చాలీసా పఠానం చేసి దేవాలయాన్ని ఆధ్యాత్మికంగా చేశారు.అదేవిదంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు.ఈ సందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలతో లక్షణంగా దేవాలయాన్ని నిర్వాకులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ వెంకటయ్య. వెంకట్రావు.మాజీ సర్పంచ్ సంతోష్.విష్ణు.మాజీ జడ్పీటీసీ పకిరప్ప.మాజీ సర్పంచ్ నర్సింలు. రొయ్యల బాల్ రాజ్.రమేష్. కుమార్.వార్డ్ సభ్యులు.మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు.పూజారి లు మాధవాచారి. గోవింద చారి. ఆనందచారి. మద్దేస చారి.తమ్మాలి ప్రవీణ్.గ్రామ ప్రజలు. వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో తాగునీటి బోరు

- తీరిన డబిల్‌పూర్ గ్రామ ప్రజల నీటి సమస్య

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 25):** సొంత గ్రామానికి ఏదో ఒక సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న నాయకుడు ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ నివాసి, ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి గ్రామంలో ఏర్పడిన తాగునీటి కొరతను తీర్చేందుకు సొంత నిధులతో బోరు వేయించి, మోటర్ ఏర్పాటు చేయించారు.గ్రామ ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని



తెలుసుకున్న వెంటనే స్పందించిన విఘ్నేశ్వర్ రెడ్డి, గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన తాగునీటి బోరు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అప్పగించారు. ఈ బోరు ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రానికి కూడా తాగునీరు అందుబాటులోకి వచ్చింది.గ్రామ ప్రజల సమస్యను తన సొంత సమస్యగా భావించి తక్షణమే పరిష్కారం చూపిన ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నీటి కొరత నుంచి విముక్తి కలిగినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నాయకత్వం గ్రామానికి ఆదర్శమని పేర్కొన్నారు.

# దశదినకర్మకు హాజరైన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

- జూపల్లి సత్యనారాయణకు నివాళులు

శామీర్పేట్, మేజర్ న్యూస్ (జనవరి 25): శామీర్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి సత్యనారాయణ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా, వారి దశదిన కర్మ కార్యక్రమం శనివారం కుటుంబ సభ్యులు ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ హాజరై, సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైఎస్ గౌడ్, ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, బాలరాజ్, రవీందర్ రెడ్డి, కుమార్ యాదవ్,



చిన్న రమేష్, బాలరాజ్ గౌడ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాంగ్రెస్ గూటికి పలువురు బీఆర్ఎస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్



**శామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 25):** మూడు చింతపల్లి మున్సిపాలిటీ నాలుగో వార్డ్ పరిధిలోని లక్ష్మాపూర్ తాండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ చెందిన నాయకులు ధీరావత్ అశోక్, ఉగ్లావత్ బాలు, లేకవత్ వెంకటేశం, లేకవత్ చందన్ తో పాటు 10మంది బీఆర్ఎస్ నాయకులు ఆదివారంమూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులమై పార్టీలో చేరామని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, నాయకులు వంగా లక్ష్మా రెడ్డి, జెర్రి పోతుల నర్సిములు, గుర్రం బస్వా రెడ్డి,రత్నాల మహేష్, జయల పాండు, బందెల యాదగిరి, ఎల్లగోని సంతోష్ గౌడ్,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు శక్తివంతమైనది

తహసీల్దార్ రాంబాబు




**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 25):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధంగా అత్యంత శక్తివంతమైనదని తహసీల్దార్ రాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది, స్థానిక యువతతో నిర్భయంగా, కుల మత వర్గాలకతీతంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ రాంబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. యువతీ, యువకులు ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో లివర్ ప్యాంక్రియాస్ మరియు ఎండోస్కోపి కేంద్రాన్ని ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. వనపర్తి పట్టణంలో నూతనంగా గ్యాస్ట్రో లివర్ ప్యాంక్రియాస్ మరియు ఎండోస్కోపి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ కిరణ్ కుమార్ గారి ఎమ్మెల్యే అభినందించారు.దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణానికి రోజు లక్షల సంఖ్యలో ప్రజలు వస్తూపోతూ ఉంటారని, అభివృద్ధి చెందుతున్న ఇలాంటి పట్టణాల్లో అధునాతన ఆసుపత్రులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఎక్కువగా నిరుపేదలు ఉంటే ఈ ప్రాంతంలో బాధితులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ, వైద్యాన్ని వ్యాపారంలో కాకుండా సేవా భావంగా భావించి ప్రజలకు ఆయన వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, పి జె బాబు, తిరుమల మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** హైదరాబాద్ బేగంపేట్ సన్ షైన్ హాస్పిటల్ లో స్వల్ప అనారోగ్య సమస్యతో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే.జగదీశ్వర్ రెడ్డిని మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్.





**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో ఆదివారం పెబ్బేరు జనని హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. వారు రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు, గర్భసంచి వ్యాధి సమస్యగల స్త్రీలకు ముఖ్య ఉద్దేశంగా ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తొమ్మిది నెలల పాటుగా ఎంతో జాగ్రత్తగా ఉండాలని,ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని, డాక్టర్ల సూచనల మేరకు అధిక పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ఆమె తెలియజేశారు. అనంతరం నస్రిన్ బేగంకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత రాజశేఖర్, ఉపసర్పంచ్ భరత్ బాబు, వార్డు నెంబర్లు, జి వీరబ్రహ్మం, పరమేష్, బోయ శేఖర్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులు రెవిన్యూ సిబ్బంది ప్రతిజ్ఞ చేయించిన తాసిల్దార్ బి నరేందర్



**ధరూర్ సూర్య న్యూస్ :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయం నుండి వైయస్సార్ చౌరస్తా వరకు విద్యార్థులు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించిన తాసిల్దార్ నరేందర్ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం పాల్గొన్న వారితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి ఓటు ప్రతి పౌరుడి బాధ్యత ఓటు హక్కును వినియోగించుకోవడం ఓటు విలువ తెలుసుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు వజ్రాయుధం లాంటిదని దీనిని సరైన విధంగా వినియోగించుకున్నప్పుడు సమాజంలో మంచి మార్పులు చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి.

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని , వీబీజీ రామ్జీ చట్టని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి మండలం, పెద్దగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని, చేపట్టిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నీరుగారుస్తూ, చివరికి పథకానికే స్వస్తి పలకాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడం అంటే సామాన్య ప్రజలపై బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మాత్రమే లబ్ధికే పరిమితమయ్యారు గాని,రైతులు, కార్మికులు, పేదల సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేరని విమర్శించారు.ప్రజల హక్కులను కేంద్ర ప్రభుత్వమైన బిజెపి కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ మౌనంగా ఉండదని, గ్రామ, పట్టణ, ప్రాంతాల్లో ప్రజల్లో చైతన్యం చేస్తూ ఉద్యమిస్తామన్నారు. గ్రామీణ ఉపాధి, సామాజిక న్యాయం కోసం పేదల పక్షాన మా పోరాటం ఉంటుందని అన్నారు.గతంలో ఉపాధి హామీ చట్టంలో కాంట్రాక్టర్లపై నిషేధం ఉండేదనీ, బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంలో కన్వర్జెన్స్ పేరిట కాంట్రాక్టర్ల ప్రవేశంతో అవినీతి దోపిడీకి తెర తీశారన్నారు.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 100% సమర్థవంతంగా వ్యయం భారం భరించేది, కానీ బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంలో 60% కేంద్ర ప్రభుత్వం భరిస్తే.. 40% రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం భరించాలని సూచించడం విడ్డూరంగుందన్నారు.వీబీ జీ రామ్జీ చట్టంలో మొదటగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇస్తే .. మిగతా 60 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వంద రోజులు పని దినాలలో పనిచేసిన వారందరికీ సమన్యాయంగా పని హక్కు కల్పించమన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంలో 125 రోజుల పరిధిలో కల్పిస్తామని ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తుందన్నారు.బిజెపి తెచ్చిన కొత్త చట్టంలో దళిత ఆదివాసి కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. నిరుద్యోగశీ తీవ్రంగా పెరిగిందని, వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతున్నాయి అన్నారు. గ్రామీణ ప్రజల జీవితాల పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దగూడెం సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉప సర్పంచ్ పోలికమ్మ, గ్రామ కాంగ్రెస్ నేతలు గుండాల రాములు, శేఖర్ రెడ్డి, బుచ్చిబాబు, రొయ్యల శివయ్య, రవికుమార్, రమేష్, ఇసాక్, నాగన్న, మల్లేష్, పల్సర్ రాములు, వెంకటేష్, ఆంజనేయులు, కండక్టర్ ఆనంద్, వాల్య నాయక్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ , వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**- బాసు హనుమంతు నాయుడు**







**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చింత రేవుల గ్రామంలో శ్రీశ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు బాసు హనుమంతు నాయుడు హాజరై,శ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులను పొందారు. అనంతరం,ఆలయ అర్చకులు వారిని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది అని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా శ్రీ అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ మరియు పెద్ద చింతరేవుల గ్రామం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సుఖ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, బీచుపల్లి, ముని రెడ్డి, వెంకటేష్ నాయుడు, చక్రిధర్ రెడ్డి,పూడూరు ఈశ్వర్, జాంపల్లి భరత్ సింహారెడ్డి, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, పూడూరు రఘు నాయుడు, డ్యాం శీను, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, ఆనంద్, రాముడు, ధరూర్ రాము, రమేష్, నరసింహులు, రవి, వీరేష్, కృష్ణ,రాజు, మోహన్, నాగరాజు, వెంకటేష్, నరసింహా, గోవిందు, ప్రహ్లాద్, రాముడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

77వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
నేడు 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా ఎర్రవల్లి మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు



K. Parashuramudu
(M.Sc., B.Ed.,)
Correspondent



K. Aruna
(BA., B.Ed.,)
Principal

సత్యసాయి హైస్కూల్
ఎర్రవల్లి గ్రా॥ & మం॥, జోగులాంబ గద్వాల జిల్లా

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757